APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 11-03-2025 | సంపుటి : 15 | సంచిక : 228 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



నేను ఎవరి సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదు

2లో



యాదాద్రిని సందర్శించిన గవర్నర్

2లో

# కుల రక్కసిపై ఉరిమిన నల్లకోటు!

## ప్రణయ్ హత్య కేసులో ప్రధాన నిందితుడికి మరణశిక్ష విధింపు

- సంచలన తీర్పు వెలువరించిన నల్గొండ న్యాయస్థానం
- సుభాష్‌శర్మకు ఉరి ఖరారు.. మిగతా వారికి యావజ్జీవ శిక్ష

**నల్గొండ- నీలగిరివార్త :**
రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. మిగతా నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయస్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హోంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుపారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు

మిగతా 2వ పేజీలో...





## ముగిసిన నామినేషన్ల పర్వం

- బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ దాఖలు
- కాంగ్రెస్ నుంచి ముగ్గురు నామినేషన్
- సీపీఐ నుంచి ఒక్కరు సమర్పణ

2లో



## రండి.. ఖర్చు నాదే!

### రాజకీయాల్లోకి యువనేతలకు కేసీఆర్ పిలుపు

- సరికొత్త రాజకీయాలపై బీఆర్ఎస్ అధినేత సంచలన నిర్ణయం
- ఆసక్తి ఉన్న యువకులకు అవకాశం
- సైలెంట్‌గా ఉన్న కేసీఆర్ ఇప్పుడే బయటకొస్తున్న నేపథ్యం
- గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేసే పరిస్థితిపై దృష్టి
- కాంగ్రెస్, వామపక్షాలు బరిలోకి దిగే విషయంపై పరిశీలన
- వరంగల్‌లో పార్టీ రజతోత్సవ సభ నుంచి ప్రణాళిక రెడీ
- ఆరోగ్య పరిస్థితి కుదుటపడడంతో కేసీఆర్ రాజకీయంగా దూకుడు

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి కుదుటపడడంతో, రాజకీయంగా దూకుడు పెంచారు. కేసీఆర్ ఇప్పుడు రాజకీయాల్లో మరింత యాక్టివ్ అయ్యేందుకు తీవ్రస్థాయిలో కష్టపడుతు న్నారు. ఇన్నాళ్ళు సైలెంట్ గా ఉన్న కేసీఆర్ ఇప్పుడిప్పుడే బయటకొస్తున్నారు. కేసిఆర్ రాజకీయంగా దూకుడు పెంచేందుకు పార్టీ

మిగతా 2లో...

## బడ్జెట్ సెషన్‌కు బాపు!

- అసెంబ్లీకి హాజరుకానున్న కెసిఆర్
- గవర్నర్ ప్రసంగం.. బడ్జెట్ సెషన్‌కు రాక
- వెల్లడించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో జీరో!



- హస్తినలో ముఖ్యమంత్రి రిక్తహస్తమేనన్న కేటీఆర్
- ఆయన వల్లే కోవర్టుల టాపిక్ తెచ్చిన రాహుల్
- గతంలో దాసోజుకు ఎమ్మెల్సీని బీజేపీ అడ్డుకుందని విమర్శలు
- విద్యార్థుల పట్ల సర్కారుకు మానవత్వం లేదని ఆగ్రహం
- తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవని ప్రకటించిన మాజీ మంత్రి
- ఫార్ములా ఈ రేసు కేసులో మళ్లీ నోటీసులు ఇస్తారని వెల్లడి
- ఫార్ములా ఈ రేసుకు రూ.40 కోట్లు పెడితే తప్పు పట్టిన ప్రభుత్వం.. అందాల పోటీలకు 200 కోట్లు ఎలా పెడుతున్నారని ప్రశ్న

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి

మిగతా 2వ పేజీలో...

## తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు


అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం నామినేషన్ వేశారు. ఈ కార్యక్ర మానికి హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు

మిగతా 2వ పేజీలో...

# సీఎం ఖేల్ ఖతం

## రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం ఫుల్లు సీరియస్

- ఢిల్లీ చేతుల్లోకి టీకాంగ్రెస్
- చెల్లుబాటు కాని సీఎం మాట
- ఢిల్లీకి రావొద్దని హైకమాండ్ హుకుం
- అసలు సీఎంను కలవని విజయశాంతికి టికెట్
- అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్ పేర్లు ఖరారు
- ముగ్గురు ఎమ్మెల్సీల్లో రేవంత్ మనిషి ఒక్కరూ లేరు!
- ఢిల్లీ పెద్దల వద్ద పారని సీఎం పాచికలు
- కులగణన నివేదికలపైనే అధిష్టానంలో మరింత ఆగ్రహం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కాంగ్రెస్ అదిష్టానం వద్ద రేవంత్ ఆట ముగిసినట్టేనా? ఇటీవల పరిణామాలకు తోడు, తాజాగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనతో ఇదే విషయం సుస్పష్టమవుతున్నది. ఆయన తన సహచరుడు వేం నరేందర్‌రెడ్డికి టికెట్ ఇప్పించుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించకపోగా ప్రకటించిన ముగ్గురు అభ్యర్థుల్లో రేవంత్‌రెడ్డి మనిషి ఒక్కరూ లేకపోవడం గమనార్హం. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో తన అనుచరుల కోసం తాపత్రయపడిన రేవంత్‌ను కాంగ్రెస్ హైకమాండ్ దగ్గరికి కూడా రానివ్వలేదని స్పష్టమవుతున్నది. తన సన్నిహితుడికైనా టికెట్ ఇవ్వాలని ఆయన చేసిన వేడుకోలును అధిష్ఠానం లైట్ తీసుకున్నట్టు తేలిపోయింది. తన ఆత్మగా ముద్రపడిన

మిగతా 2వ పేజీలో...

## బీఆర్ఎస్‌ను నేనే ఓడించా!

- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి తానే కారణమన్న సీఎం
- కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించింది నేనే
- కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు
- కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు
- తెలంగాణ కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీకి వెళ్తా
- మీడియా చిట్‌చాట్‌లో రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :**
పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి

మిగతా 2వ పేజీలో...

# ప్రభుత్వ సేవల్లో వందశాతం నాణ్యత

- ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాల అమలు
- రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాలపై చంద్రబాబు సమీక్ష



**అమరావతి- నీలగిరివార్త :**
ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్ధిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలు చేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష చేశారు. వివిధ పథకాల అమల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ప్రతివారం నాలుగు శాఖలపై సమీక్ష చేస్తున్న సీఎం చంద్రబాబు... ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై సమీక్ష చేశారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని ఆదేశాలు ఇచ్చారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని, దీన్ని పూర్తిగా నివారించాల్సిందే అని సీఎం అన్నారు. మెరుగుపడ్డ ఆసుపత్రి సేవలుఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు రాసిచ్చిన

మిగతా 2వ పేజీలో...



## మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు

2లో

నీలగిరి వార్త
మంగళవారం
11- 03- 2025



## మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు

**నాటి పరిస్థితులను గుర్తుచేసుకున్న కేటీఆర్, హరీశ్‌రావు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకమైన ఘట్టాల్లో ఒకటైన మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు నాటి సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ పాలకుల ఆంక్షలకు తట్టుకొని.. నిర్బంధాలకు ఎదురొడ్డి.. అరెస్టులను ఎదురించి.. లక్షలాది తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ట్యాంక్ బండ్‌పై గర్జించిన అపురూప సన్నివేశాలు ఇప్పటికీ కళ్ళ ముందు మెదులుతున్నాయని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వివిధ పోరాట రూపాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అమరవీరులకు జోహార్.. జై తెలంగాణ అని వ్యాఖ్యానించారు. 'మిలియన్ మార్చ్'తో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడ్డ సందర్భమని హరీశ్‌రావు అన్నారు. ఆంక్షల పద్మవ్యూహాన్ని బద్దలుకొట్టుకుని లక్షలాదిగా జనం తరలివచ్చారని గుర్తుచేసుకున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ ప్రస్థానంలో అదో కీలక ఘట్టమని వ్యాఖ్యానించారు. ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన అసలు సిసలు ప్రజా విప్లవమని అన్నారు. ఆంక్షలు, నిర్బంధాల కట్టడిని చిత్తడి చేసి జలమార్గం గుండా టాంక్ బండ్ చేరుకొని, మిలియన్ మార్చ్ లో పాల్గొని నేటికీ 14 ఏళ్లు పూర్తయ్యాయని అన్నారు. ఆ అపురూప దృశ్యాలు ఇప్పటికీ కళ్ళ ముందు కదలాడుతున్నాయని చెపా-ృరు. నాటి ఉద్యమ పోరాటాలు ఇంకా రగిలిస్తూనే ఉన్నాయని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు చూపిన తెగువకు, పోరాటానికి సెల్యూట్ అని అన్నారు. ప్రాణాలు సైతం అర్పించిన అమరులకు జోహార్ తెలిపారు.



## యాదాద్రీని సందర్శించిన గవర్నర్

**యాదగిరిగుట్ట- నీలగిరివార్త :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగశాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## బడ్జెట్ సమావేశాలకు బాపు!

- అసెంబ్లీకి హాజరుకానున్న కెసిఆర్
- గవర్నర్ ప్రసంగం.. బడ్జెట్ సెషన్‌కు రాక
- వెల్లడించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఈ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. తొలిరోజు ఉభయసభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. గవర్నర్ ప్రసంగానికి కెసిఆర్ హాజరవుతారని చెప్పారు. బడ్జెట్ ప్రసంగంలోనూ కేసీఆర్ పాల్గొంటారని వెల్లడించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్.. మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎల్లుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. తర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడమే మంచిదని ఒక కొడుకుగా తన అభిప్రాయమని చెప్పారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని అన్నారు. వాళ్ల పిచ్చి మాటలు, పనికిమాలిన దూషణలు, కారుకూతలు వినడానికి కేసీఆర్ రావద్దనేది కొడుకుగా తన అభిప్రాయమని వివరించారు.బీఆర్ఎస్ సభకు వరంగల్ అనువైన ప్రాంతమని కేటీఆర్ తెలిపారు. అన్ని రకాల రవాణా సదుపాయం ఉందని పేర్కొన్నారు. ప్లీనరీ విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున రెండు సభలు పెడితే ఇబ్బంది అని భావించామని తెలిపారు.

## బీఆర్ఎస్‌ను నేనే ఓడించా!

మొదటిపేజీ తరువాయి..

వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు

- నేడు నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ
- రెండు తెలుగు రాష్ట్రాల్లో పది స్థానాలకు పోటీ
- పోటీ లేకపోవడంతో ఏకగ్రీవం అయ్యే అవకాశం



**హైదరాబాద్/అమరావతి- నీలగిరివార్త :**
రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగనుంది. నామినేషన్లను పరిశీలించాక, ఈ నెల 13న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఇందులో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎగ్గె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా రియాజుల్ హాసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదలైంది. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరపున నాగబాబు, టీడీపీ తరపున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా.. మిగిలిన నలుగురు అభ్యర్థులు ఈరోజు అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించగా.. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. తెలుగుదేశం తరపున ఎమ్మెల్సీలుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, విష్ణుకుమార్ రాజు, రఘురామకృష్ణం రాజు, పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. అలాగే అసెంబ్లీ కమిటీ హాల్లో బీజేపీ అభ్యర్థి సోమి వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి. పొత-్తులో భాగంగా సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. సీపీఐ తరపున నెల్లికంటి సత్యాన్ని బరిలోకి దిగారు. వీరంతా నేడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ తన అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. 13న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించనుంది.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో జీరో!

మొదటిపేజీ తరువాయి..

తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. త్వ-రలో తెలంగాణాలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు.అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్ని కలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయ-ంలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని కేటీఆర్ పేర్కొన్నారు.

**విద్యార్థులపై దయలేని కాంగ్రెస్ ప్రభుత్వం**

విద్యార్థుల పట్ల దయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమపాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటనపై కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడం పట్ల మండిపడ్డారు. గురుకులాల్లో మోగుతున్న విద్యార్థుల మరణమృదంగాన్ని ఆపడం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చివరికి కనీస మానవత్వం కూడా లేదని తేలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ కాంగ్రెస్ సర్కారు వల్ల ఆదిలా బాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలోని బాలికల ఆశ్రమ పా-ఠశాలలో లాలిత్య చక్రం అనే మరో తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికరమని అన్నారు. కళ్ల ముందు విగతజీవిగా పడి ఉన్న బిడ్డ మృతదేహం చూసి గుండెలు పగిలిన తల్లిదండ్రులను ఓదార్చాల్సింది పోయి, పుట్టెడు దుఖంలో ఉన్న తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం అత్యంత దుర్మార్గమని కేటీఆర్ మండిపడ్డారు. కేవలం 14 నెలల వ్యవధిలోనే ఒక రాష్ట్రంలోని గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం భారత దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయని పేర్కొన్నారు.

## సీఎం ఖేల్ ఖతం

మొదటిపేజీ తరువాయి..

వేం నరేందర్‌రెడ్డికి టికెట్ కోసం రేవంత్ చేసిన విశ్వప్రయత్నాలు విఫలమయ్యాయి. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో రేవంత్ దాదాపు గంట పాటు చర్చించి ఆమెను ఒప్పించేందుకు ప్రయత్నించినా, చివరికి ఢిల్లీకి వెళ్లి పైరవీ చేసినా పట్టించుకోకుండా హైకమాండ్ అన్నీతానై ఎమ్మెల్సీ అభ్యర్థులను ఎంపిక చేసి ఆదివారం ప్రకటించింది. అద్దంకి దయాకర్‌తో పాటు రేవంత్ సూచించని విజయశాంతి, శంకర్‌నాయక్ పేర్లను ఖరారు చేసింది. వీరిలో 15 నెలలుగా అసలు రేవంత్‌రెడ్డిని కలవను కూడా కలవని విజయశాంతి పేరు ఉండడం గమనార్హం. పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించినట్టు ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆమోదంతో ముగ్గురు అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తున్నట్టు పేర్కొన్నారు. వీరు సోమవారం ఉమ్మడిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇటీవలే ఒక సీనియర్ కాంగ్రెస్ నేత ఇంటికి వెళ్లిన రేవంత్‌రెడ్డి, అధిష్ఠానం తనను ఏమీ చెయ్యనివ్వటం లేదని, అన్ని నిర్ణయాలూ హైకమాండే తీసుకుంటున్నదని, సీనియర్ ఐఏఎస్ అధికారుల పోస్టింగులను కూడా అక్కడే నిర్ణయిస్తున్నారని మొరపెట్టుకున్న 72 గంటల్లోనే పార్టీ అధిష్ఠానం అంతకంటే బలమైన నిర్ణయంతో ఎమ్మెల్సీల అభ్యర్థులను ప్రకటించటం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది. దీంతో ఇక ఆడింది ఆటగా సాగదని రేవంత్‌కు పార్టీ అధిష్ఠానం బలమైన సంకేతాలు ఇచ్చినట్టయిందని గాంధీ భవన్ వర్గాల్లో చర్చనడుస్తున్నది.

**వేం నరేందర్ రెడ్డి కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా!**

ఓసీ కోటాలో తనకు అత్యంత సన్నిహితుడు వేం నరేందర్‌రెడ్డి టికెట్ ఇప్పించు కొనేం దుకు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులను అణగదొక్కారన్న చర్చ గాంధీ భవన్ వర్గాల్లో నడుస్తున్నది. సిట్టింగ్ ఎమ్మెల్సీ, పార్టీ సీనియర్ నేత జీవ-న్‌రెడ్డిని, మరో సీనియర్ నేత జగ్గారెడ్డిని పక్కన పెట్టి, వేంకు టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేసినట్టు తెలిసింది. నరేందర్‌రెడ్డి పేరును జాబితాలో తెచ్చేందుకు రేవంత్ వ్యూహాత్మకంగా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తన ప్రతిపాదనను ఒక కీలక మంత్రి వ్యతిరేకించే అవకాశం ఉన్నదని ముందే పసిగట్టి లాబీయింగ్ చేసినట్టు పార్టీ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ముందుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ఆయనను ఒప్పించినట్టు తెలిసింది. తర్వాత టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌పై ఒత్తిడి తెచ్చి వేం పేరును ప్రతిపాదించినట్టు సమాచారం. నలుగురు సభ్యులున్న ఎంపిక కమిటీలో ముగ్గురు సభ్యులు వేంకు అనుకూలంగా ఉండటంతో నాలుగో సభ్యుడిగా ఉన్న కీలక మంత్రి ఒకరు ఇదంతా చూస్తూ మౌనంగా ఉన్నారని సమాచారం. మంత్రి పొంగులేటి సిఫారసు మేరకు ఎస్టీ కోటా కింద ఖమ్మం జిల్లాకు చెందిన విజయాభాయికి సీటు ఇప్పించాలని ప్రయత్నించినట్టు తెలిసింది. రేవంత్‌రెడ్డి పట్టుబట్టి టీపీసీసీ మీద ఒత్తిడి చేసి వేం నరేందర్‌రెడ్డి, విజయాభాయి పేర్లతో పాటు అద్దంకి దయాకర్ పేరును అధిష్ఠానికి పంపగా వారిలో ఇద్దరిని పక్కన పెట్టి అద్దంకికి అవకాశం ఇచ్చినట్టు తెలిసింది. గతంలో ఇచ్చిన హామీ మేరకు విజయశాంతి పేరును అధిష్ఠానం ఎంపిక చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. శంకర్‌నాయక్ కోసం పార్టీ సీనియర్ నాయకుడు జానారెడ్డి ఏకంగా అధిష్ఠానం వద్దే చక్రం తిప్పినట్టు చర్చ నడుస్తున్నది.

**గడ్డుకాలం మొదలైనట్టే!**

సీనియర్లను పట్టించుకోకుండా వలస వాదులకే రేవంత్ ప్రాముఖ్యత ఇస్తున్నారని అసలు కాంగ్రెస్ నేతలు పదేపదే అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రేవంత్‌కు అత్యంత సన్నిహితులుగా ముద్రపడిన కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీని తెలంగాణ బాధ్యతల నుంచి హైకమాండ్ తప్పించినట్టు స్పష్టమవుతున్నది. ఆమెకు బదులు రాహుల్‌గాంధీ సొంత టీం సభ్యురాలు మీనాక్షి నటరాజన్‌ను రాష్ట్ర ఇన్‌చార్జిగా నియమించారు. మీనాక్షి రావటంతోనే తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్‌రెడ్డి గుత్తాధిపత్యానికి కాలం చెల్లిందనే వాదనలు వినిపించాయి. మీనాక్షి రాక రేవంత్ మార్పునకు తొలిమెట్టు అని కూడా పార్టీ శ్రేణుల్లో ప్రచారమైంది. ఈ చర్చ సాగుతుండగానే తాజాగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక వ్యవహారాన్ని పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకోవడం, రేవంత్ ప్రతిపాదించిన అభ్యర్థుల పేర్లను పక్కనపెట్టి, రేవంత్‌ను ఢిల్లీకి రాకుండా నిరోధించడం, అధిష్ఠానం అనుకున్న వాళ్లకే టికెట్లు ఇవ్వడం చకచకా జరిగిపోయాయి. అధిష్ఠానం ప్రకటించిన అభ్యర్థుల్లో రేవంత్ మనిషి ఒక్కరైనా లేకపోవడం గమనార్హం. నిజానికి విజయశాంతి పేరు ఎప్పుడూ తెర మీదికి రాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లో మాత్రమే ఆమె మర్యాదపూర్వకంగా సీఎంను కలిశారు. మళ్లీ ఎప్పుడూ ఆమె ఆయన ముఖం చూడలేదు. కానీ అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. మూడు రోజుల కిందటే ఢిల్లీకి వెళ్లిన విజయశాంతి అక్కడ మంత్రాంగం చేసి టికెట్ తెచ్చుకున్నారనే ప్రచారం జరుగుతున్నది. బీజేపీ సీనియర్ నేతగా ఉన్న ఆమె, అసెంబ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చారు. ఆమె పార్టీలో చేరినప్పుడే ఎమ్మెల్సీ పదవి హామీ తీసుకున్నారని, అదే విషయం ఏఐసీసీకి గుర్తు చేసి టికెట్ సాధించారని ఆమె సన్నిహితులు చెప్తున్నారు. ప్రకటన వచ్చే వరకు శంకర్‌నాయక్ కూడా రేసులో లేరు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జానారెడ్డి నేరుగా అధిష్ఠానంతో మాట్లాడి శంకర్ నాయక్‌కు టికెట్ ఇప్పించినట్టు ప్రచారం జరుగుతున్నది. తుంగతుర్తి అసెంబ్లీ సీటు త్యాగం చేసిన అద్దంకి దయాకర్ పేరు మొదటి నుంచీ వినిపిస్తున్నదే. ఈ దెబ్బతో రేవంత్‌కు గడ్డుకాలం మొదలైనట్టేనని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

**కాంగ్రెస్ అధిష్ఠానం వద్దకు సీఎం రేవంత్‌రెడ్డి రావొద్దు!**

కాంగ్రెస్ అధిష్ఠానం వద్దకు ముఖ్యమంత్రులు వస్తానంటే వద్దన్న సందార్భాలు ఎప్పుడూ లేవని, కానీ సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వస్తానని అడిగినా హైకమాండ్ దూరం పెట్టిందని కాంగ్రెస్ శ్రేణులు చెప్తున్నాయి. ఢిల్లీ పర్యటన ఖరారైన తర్వాత కూడా రావాల్సిన అవసరం లేదని సందేశం పంపి, రేవంత్ ప్రతిపాదించిన అభ్యర్థుల పేర్లను పక్కనపెట్టి హైకమాండే అభ్యర్థులను ఎంపిక చేసి ప్రకటించటంతో ఇక తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్ పని అయిపోయినట్టేనన్న అభిప్రాయాలు పార్టీ శ్రేణుల నుంచే వినిపిస్తున్నాయి. కొన్ని నెలల నుంచే రేవంత్‌రెడ్డికి హైకమాండ్‌తో సంబంధాలు బలహీనపడ్డాయని, అనేక సార్లు ఢిల్లీ వెళ్లేందుకు ప్రయత్నించినా రాహుల్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని చెప్తున్నారు.

**రాష్ట్రంలో ప్రభుత్వ తీరుపై సోనియాగాంధీ అసంతృప్తి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై సోనియా గాంధీ బహిరంగంగానే అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారని, ఈ నేపథ్యంలోనే రేవంత్ ఎన్నిసార్లు కోరినా మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం అనుమతించ లేదని, పార్టీ నామినేటెడ్ పోస్టులు, టీపీసీసీ పూర్తి స్థాయి కార్యవర్గ విస్తరణకు కూడా అంగీకరించలేదని వారు అంటున్నారు. రాహుల్ తాను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీసీ కుల గణనను రేవంత్ అస్తవ్యస్తంగా చేశారన్న ఆగ్రహంతో ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు. బీసీ జనాభా 50 శాతానికి పైగా ఉన్నదని తెలంగాణలో తాము చేసిన కులగణన సర్వేలో తేలిందని రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రస్తావించినరోజే సీఎం రేవంత్‌రెడ్డి పనిగట్టుకొని అసెంబ్లీ సమావేశాలు పెట్టి 46 శాతమే ఉన్నదని ప్రకటించటంతో రాహుల్ ఖిన్నుడైనట్టు సదరు నేత వివరించారు. అతను (రేవంత్‌రెడ్డి) మన కంట్రోల్‌లో ఉన్నాడా? బీజేపీ ముసుగు కిందికి వెళ్లిపోయాడా? కనుక్కోండి అని సదరు నేతతో చెప్పినట్టు సమాచారం.

## ప్రభుత్వ సేవల్లో వందశాతం నాణ్యత

మొదటిపేజీ తరువాయి..

మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా.. దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు.చెత్త సేకరణఅదే విధంగా మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీనుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని..వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికిఅధికారులు తెలిపారు.రెవెన్యూ సేవలు రెవెన్యూ సేవలకు సంబంధించి మీ పాసుపుస్తకం దరఖాస్తుపై రుసుము కాకుండా ఏవైనా అదనపు ఛార్జీలు తీసుకుంటున్నారా అన్న ప్రశ్నకు అవును అని 24.95 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి విచారణ కొరకు నోటీసు ఇచ్చారా అన్న ప్రశ్నకు ఇచ్చారు అని 40.61 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా అన్న ప్రశ్నకు 63.33 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. అదే విధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రు-సుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా అన్న ప్రశ్నకు 22.04 శాతం మంది అవును అని, మీ భూమి సర్వే చేయుటకు మీకు విచారణ తేదీ, సమ-యం తెలుపుతూ నోటీసు జారీ చేశారా అన్న ప్రశ్నకు అవును అని 59.80 శాతం మంది, మీకు ఇచ్చిన నోటీసు ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా అన్న ప్రశ్నకు అవును అని 56.51 శాతంమంది సమాధానం ఇచ్చారు. రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని, ఆ మేరకు అధికారులు పని చేయాలని సీఎం అన్నారు.భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలిదేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత, వంటి వివిధ అంశాలపై భక్తుల అభి-ప్రాయాలను కూడా ప్రభుత్వం తెలుసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా అన్న ప్రశ్నకు 70 శాతం మంది అవును అని, దేవాలయాల్లో మౌలిక వసుతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా అన్న ప్రశ్నకు 81 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...దేవాలయాల్లో భక్తుల పట్ల మర్యాదగా, సౌమ్యంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని, క్యూలైన్ల నిర్వహణతో పాలు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని...స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. దేవునిసేవలో పని చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు...వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని.... వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం అన్నారు. జాతరలు, ఇతర వేడుకల సందర్భాల్లో అందరికీ వసతి ఇవ్వలేని సమయంలో టెంట్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్క్ ఫ్రం హోంపై సర్వేరాష్ట్రంలో వర్క్ ఫ్రం హోంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్క్ ఫ్రం హోంతో పాటు నైబర్‌హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇంటి నుంచే పని విధానంలో వసతులు, శిక్షణ అందించడం అవకాశలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## నేను ఎవరి సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదు

- రాజకీయంగా ఫైట్ చేస్తా
- త్వరలో సినిమాల్లో కూడా నటిస్తున్నా : జగ్గారెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :** తాను సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... రాజకీయాల్లో ఫైట్ చేస్తానని.. త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అతిత్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషిం చనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో ఆయన వెల్లడించారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి అతనే జగ్గారెడ్డి అని అన్నారు. ఈ మధ్య కాలంలో ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉంది అని చెప్పారన్నారు. 'ఆ కథలో మీ పాత్ర ఉందని అన్నారు. ఆ సినిమాలో నటిస్తా అని చెప్పాను. ఈ కథలో నా ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుంది. ఈ ఉగాదికి సినిమా కథ విని.. వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తాం. పీసీసీ, సీఎం అనుమతి తీసుకొని నటిస్తాను' అని వెల్లడించారు. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేశారు జగ్గారెడ్డి. అదే 'జగ్గారెడ్డి. వార్ ఆఫ్ లవ్' అనే టైటిల్‌ను ఖారారు చేసినట్లు తెలిపారు. ఇక రాజకీయ అంశాలపై మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక చూసి మైండ్ బ్లాక్ అయిందన్నారు. తాను రాజకీయంగా షాక్‌లో ఉన్నట్లు తెలిపారు. తన షాక్‌కు కాలం సమాధానం చెబుతుందన్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు జట్టి కుసుమ అని తెలిపారు. అనుకోకుండా ఢిల్లీకి తెలంగాణ నుంచి నేతలు రాలేదన్నారు. 2017లో రాహుల్ గాంధీ సంగారెడ్డి సభను తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి కష్టాలు పరిణామాలు చెప్పాలని అనుకున్నానని.. దానిపై రాహుల్ గాంధీని కలిసేందుకు ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడించారు. రాహుల్ గాంధీని సమయం అడిగానని అన్నారు. కుసుమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిప్యూటీసీఎం భట్టి విక్రమార్కకు చెప్పానన్నారు. తాను ఢిల్లీకి వచ్చి కుసుమ అంశం మాట్లాడాలని అనుకున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశాన్ని ముందే చెప్పినట్లు తెలిపారు. తాను ఢిల్లీకి వచ్చినప్పుడు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,కేసీ వేణుగోపాల్ లేరని జగ్గారెడ్డి వెల్లడించారు.

## కుల రక్కసిపై ఉరిమిన నల్లకోటు!

మొదటిపేజీ తరువాయి..

హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్న విషయం తెలిసిందే.

## రండి.. ఖర్చు నాదే!

మొదటిపేజీ తరువాయి..

నేతలను కూడా సిద్ధం చేస్తున్నారు. ఇప్ప టివరకు పార్టీ చూసి చూడనట్టు ప్రజా పోరాటాలు చేసింది. ఇక ముందు ఉద్యమ సమ-యంలో ఏ విధంగా అయితే పోరాటాలు జరిగాయో, అదే స్థాయిలో ఇప్పు డు ప్రజల్లోకి వెళ్లేందుకు గులాబీ పార్టీ రంగం సిద్ధం చేసుకుంటుంది. వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవ సభ తర్వాత నుంచి దూకుడు పెంచాలని కేసీఆర్ ప్రణాళిక రెడీ చేసి పెట్టు కున్నారు. ముఖ్యంగా పార్టీ నాయకులు కొంతమంది సైలెం ట్‌గా ఉంటున్నట్లు కేసుల భయంతో బయటకు రావడానికి ఆసక్తి చూపించడం లేదని కేసీఆర్ భావిస్తున్నారు. దీనితో భయపడే నాయకులను పక్కన పెట్టేందుకు కూడా అధిష్టానం సిద్ధమవుతోంది. యోజకవర్గాల్లో ఇన్చార్జిలను మార్చేందుకు పార్టీ అధిష్టానం ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసింది. కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తున్నారు అనే అనుమానాలు కూడా గులాబీ అధిష్టానం వ్యక్తం చేస్తుంది. దీనితో వారందరినీ పక్కన పెట్టేందుకు కేసిఆర్ సిద్ధమ వుతున్నవారు. ముఖ్యంగా పార్టీ బలంగా ఉన్న వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో పార్టీ బలహీన పడటానికి కోవర్ట్ నాయకులే కారణం అనే భావనలో ఉన్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డితో సన్నిహితంగా ఉన్న మాజీ మంత్రులు కొంతమందిని ఇప్పటికే గులాబీపార్టీ గుర్తించి వారందరినీ పార్టీ నుంచి సాగనంపాలని కూడా భావిస్తున్నారు ఉన్న పళంగా పార్టీ నుంచి పంపించడం కాకుండా పార్టీ పదవుల నుంచి పక్కకు తప్పించి, కొత్త వారికి అవకాశం ఇవ్వాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నేతల పేర్లను కూడా సిద్ధం చేసి పెట్టుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు దగ్గరకు వస్తున్న తరుణంలో హైదరాబాదులో మళ్లీ గులాబీ పార్టీ పాగా వేయాలని ప్రయత్నాలు మొదలుపెట్టింది. కాంగ్రెస్,బీజేపీ మధ్య ప్రధానంగా పోరుఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో జాగ్రత్తగా రాజకీయం చేస్తోంది గులాబీ పార్టీ. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీజేపీ టీడీపీ కలిసి పోటీ చేసే అవకాశం ఉంది.ఇక కాంగ్రెస్,వామపక్షాలుకల్సి కలిసి ఎన్నికల్లో బరిలోకి దిగనున్న పరిస్థిత-ుల్లో దీంతో జాగ్రత్తగా గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో సత్తా చాటాలని పార్టీ నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తున్నారు. వారందరినీ పార్టీ నుంచి సాగనంపే ఆలోచనలో ఉన్న పళంగా పార్టీ నుంచి పంపించడం కాకుండా పార్టీ పదవుల నుంచి పక్కకు తప్పించి, కొత్త వారికి అవకాశం ఇవ్వాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నేతల పేర్లను కూడా సిద్ధం చేసి పెట్టుకున్నారు. కొత్త నేతల్నివెతకాలని,రాజకీయాల్లో ఆసక్తి ఉన్న యువ నాయకులకు అవకాశం కల్పించాలని కేసీఆర్ ఇప్పటికే పార్టీ కీలక నేతలకు సూచించారు.అవసరమైతే ఆర్థికంగా అండదండలు అందించడానికి పార్టీసిద్ధంగా ఉందని ఈ విషయంలో భయపడాల్సిన అవసరం లేదని కేసీఆర్ స్పష్టం చేసినట్లు సమాచారం.

## తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్ రేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ కార్ రేసుకు రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని అన్నారని కేటీఆర్ అన్నారు. మరి అందాల పోటీలకు రూ.200 ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం
11-3-2025




# ఎమ్మార్సీకి పరిమితం చేసిన ఎంఈఓ మెయినుద్దీన్ సస్పెండ్ చేయాలి

**ఆదోని సబ్ కలెక్టర్ ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘ నాయకులు**



నీలగిరి వార్త , సోమవారం:
ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నటువంటి మంత్రాలయం ఎంఈఓ పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఈరోజు పి ఎస్ యు ఆర్ యు ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ వినత పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పి ఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్ ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ మాట్లాడుతూ మంత్రాలయం మండలంలో ఎంఈఓ గా విధులు నిర్వహిస్తున్న మెయినుద్దీన్ నిబంధనలకు అనుసరించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉప విద్యాధికారులు, మండల విద్యాధికారులు వారి కార్యాలయం లో కార్యాలయ పనులు నిమిత్తం జీతాలు చేయటం సర్వీస్ రిజిస్టర్లు నిర్వహణ ఉపాధ్యాయులను వారి వద్దనే అనగా కార్యాలయల్లోనే పాఠశాల లకు వెళ్లకుండా వున్నారని, అలాంటి పనులకు ఏ మాత్రం టీచర్లను వినియోగించుకోకూడదు అని గౌరవ పాఠశాల కమీషనర్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.అయినప్పటికీ మంత్రాలయం మండల విద్యాధికారి పి.మైన్నుద్దీన్ సదరు ఉత్తర్వులు లెక్క చేయకుండా ఒక మరియు ఇద్దరు టీచర్లను నియమించుకొని ఆయా పాఠశాల లలో హాజరు వేసిన తరువాత కార్యాలయం పనులకు వినియోగించుకుంటున్నారు. దాంతో సదరు టీచర్లు పాఠశాలకు వెళ్లి హాజరు వేసుకొని పాఠశాలలకు డుమ్మా కొడుతున్నారు అంతేకాకుండా కీలకమైన పనులు, జీతాలు చేయడం సర్వీస్ రికార్డులు నిర్వహణ, పాఠశాల గ్రాంట్ బిల్లులు, ఇంక్రిమెంట్లు మెడికల్ బిల్లులు తదితర పనులు చేయడం జరుగుతుంది.దీంతో ఉపాధ్యాయుల నుండి లంచం తీసుకోవడమే కాకుండా బిల్లులు చేయడానికి టీచర్స్ దగ్గర ఒక్కో పనికి ఒక్కోదరా నిర్ణయించి బీరసరాలు జరిపి కు అందజేస్తున్నారు. వీరు ఎన్నో యెల్ల నుండి పాఠశాలలకు వెళ్లకుండా ఏద్దేచ్ఛగా %వీవశీ% కార్యాలయం పనులు, అవీనితి లో కు సహకారం చేస్తూ, వారికి సరిపోని ఉపాధ్యయులను వేధిసున్నారు కావున సదరు ఉపాధ్యాయులను వెంటనే విధులు నుంచి తొలగించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. లేని పక్షాన దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు 10 వేల కోట్ల రూపాయల కేటాయించాలి. సిపిఐ




నీలగిరి వార్త ,ఎమ్మిగనూరు
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయింది. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఫిబ్రవరి 28వ తేదీ నాడు 2025..26 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం జరిగింది అని ఎమ్మిగనూరు సోమప్ప కూడినందు ధర్నా కార్యక్రమం చేపట్టారు ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువ గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేసి కరువు వలసలు నివారిస్తామని ఆమె ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేస్తారని జిల్లా ప్రజలు ఆశించారు. ప్రస్తుతబడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువ ఎల్.ఎల్.సి కి కేవలం 30 కోట్లు విదిల్చిచి చేతులు దులు పుకోవడం చాలా అన్యాయం,కే.సీ.కెనాల్ ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో సాగు నీరు, కర్నూలు నగరానికి త్రాగునీరు అందించాల్సిన గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు బడ్జెట్లో గుం డు సున్న చుట్టారు.దీని కారణంగా రాబోయే కాలంలో జిల్లా మరింత వెనుకబాటుకు గురవు తుంది. బడ్జెట్ సమావేశాలలో సవరణలు చేసి జిల్లా అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, నూతన పరిశ్రమలు ఏర్పాటుకు నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మానవత్వం చాటుకున్న మంత్రాలయం ట్రావెల్స్ యాజమానులు

**అనారోగ్యంతో మృతి చెందిన డ్రైవర్‌కు ఆర్థిక సహాయం**



నీలగిరి వార్త , సోమవారం
మండల కేంద్రమైన మంత్రాలయంలో డ్రైవర్ సంగమేష్ సుమారు 20 సంవత్సరాల నుండి ప్రైవేటు వాహనాల డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, జనవరి మాసంలో 25 వ తేది న అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రాలయం ప్రైవేటు వాహనాల యజమానులు మానవత్వంతో డ్రైవర్ సంగమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని మంచి మనసుతో ఆలోచించి యజమానులతో చందాలు సేకరించారు.చందాల రూపంలో సేకరించిన మొత్తం డబ్బు ను సుమారు 31,000/- రూపాయలను సంగమేష్ భార్య కు అందించారు.అంతేకాకుండా యజమానులు 25 కేజీబీ ల బియ్యం పాకెట్ ను అందించారు.ఈ కార్యక్రమంలో వడ్డే.నారాయణ, పెట్రోల్ బంక్ శీనన్న,సాంబశివ గౌడ్,అమీన్ భాష, నరేష్, వడ్డే.వెంకట్ రాజు,వేణు,రఘు,ఈషా,విజయ్, మాధవరం రఘు,ఎల్లా, ఖాజా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 194వ వర్ధంతి వేడుకలు

నీలగిరి వార్త ,ఎమ్మిగనూరు



ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు తాలూకా ఇన్చార్జి ఎం సీ గిడ్డయ్య మాదిగ, పూలే-అంబెడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సింగనేటి. నరసన్న సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3 -1897 మార్చి 10 భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగ శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. ఈ కార్యక్రమంలో బీసీ రామచంద్ర పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఈసీ మెంబర్ జి మనోహర్ ఈసీ నెంబరు కుమ్మరి నాగరాజు నందవరం మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు ముగతి ప్రతాప్ ఎమ్మార్పీఎస్ గోనెగండ్ల మండలం నాయకులు పెద్దమరివీడు ఎన్ ఆంజనేయులు, చక్రవర్తి,చిన్న,యోహాను, కందనాతి మస్లిం, పాల్గొన్నారు.

# యువత పోరు కరపత్రాలు విడుదల

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**
**వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు**






నీలగిరి వార్త , సోమవారం
బుధవారం రోజు ఉదయం 9.30 గం.లకు విద్యార్థులను, యువతను మోసగిస్తున్న కూటమి సర్కార్ పై నిరసన తెలుపుతూ యువత పోరు వై.యస్.ఆర్.సి.పి తరపున విద్యార్థి, యువత సమస్యల పరిష్కారానికి కర్నూలులోని గౌరీగోపాల్ సర్కిల్ దగ్గర నుండి ర్యాలీగా వెళ్లి కర్నూలు జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి. 12వ అన్ని జిల్లా కేంద్రాల్లో జరుగనున్న వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో యువత పోరు కరపత్రాలు విడుదల ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు యువత పోరు కరపత్రాలు విడుదల చేసిన వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి .గత ఎన్నికల సమయంలో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విద్యార్థులను, యువతను మాయ మాటలతో మభ్య పెట్టి ఓట్లు దండుకొని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఊసే లేదని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు బాసటగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో యువత పోరు కరపత్రాలను వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల్లో బాగంగా తల్లికి వందనం, నిరుద్యోగ భృతి గూర్చి బడ్జెట్ తో కేటాయింపులు జరగలేదన్నారు. తల్లికి వందనం లేక తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని,నెల నెలా నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి,ఇవ్వకుండా యువతను మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన బాబుకు త్వరలోనే మంగళం పాడుతారని ఆయన అన్నారు. 12 వ జరగబోయే యువత పోరు కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మంత్రాల నియోజకవర్గ ప్రజలకు తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి మరియు,మండల కన్వీనర్ బీమా రెడ్డి, జిల్లా కార్యదర్శి విశ్వనాథ రెడ్డి, వైఎస్సార్సీపీ యూత్ విభాగం అధ్యక్షులు నరావ రాజశేఖరరెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు దయ్యాల మెహాబుబ్,లక్ష్మన్న గురు, నరసింహ అచారి,బందే నవాజ్,మెహాబుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్లో అడ్డగోలుగా అక్రమ వసూల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

- ఆధార్ అప్డేట్‌కు 50కి 130, 100కు 150 తీసుకుంటున్న ఆధార్ సెంటర్ నిర్వాహకుడు. ప్రతిరోజు సుమారు 5000 కు పైగా అక్రమార్జన. అక్రమాలు నిజమే నివేదికను పై అధికారులకు పంపిస్తా కామారెడ్డి ఆర్ఐ నరసింహారెడ్డి



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గడి రోడ్లో గల ఆధార్ సెంటర్లో నిబంధనలకు విరుద్ధంగా ఆధార్ అప్డేట్ కోసం వచ్చే ప్రజల నుండి 50 రూపాయలు తీసుకోవాల్సి ఉండగా 130 తీసుకుంటూ, వంద రూపాయలు తీసుకోవాల్సి ఉండగా 150 రూపాయలు తీసుకుంటూ ఆధార్ సెంటర్ అప్డేట్ కోసం వచ్చే వారి నుండి అక్రమంగా ఆధార్ సెంటర్ నిర్వాకులు ప్రతిరోజు సుమారు 5వేలకు పైగా అక్రమ అర్జున సంపాదిస్తున్నాడని బాధితులు పేర్కొంటున్నారు. కామారెడ్డి పట్టణానికి చెందిన రామోజీ దేవిదాస్, పాల్వంచ మండలానికి చెందిన కిష్టమ్మ గారి సిద్ధ గౌడ్ అనే వ్యక్తులు తమ ఆధార్ను అప్డేట్ చేసుకోవడానికి గడి రోడ్ లో గల ఆధార్ సెంటర్ క వెళ్లగా తమ వద్ద నుండి అక్రమంగా ఇలా వసూలు చేస్తున్నారని మీడియాకు సమాచారం అందించగా మీడియా కామారెడ్డి పట్టణ రెవెన్యూ ఆఫీసర్ నరసింహారెడ్డికి సమాచారం తెలపడంతో ఆయన సంబంధిత ఆధార్ సెంటర్ కు వచ్చి పరిశీలించగా రికార్డుల్లో సైతం అక్రమంగా డబ్బులు తీసుకుంటున్నట్లు ఆధారాలతో సహా దొరకడంతో ఈ అక్రమ వసూలు నిజమేనని దీనిని పై ఉన్నత అధికారులకు నివేదికను పంపిస్తానని తెలిపారు.
బీఎస్ఎన్ఎల్ కు అనుబంధంగా పనిచేసే ఈ ఆధార్ సెంటర్ వినయ్ కుమార్ అనే వ్యక్తికి ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. సంబంధిత ఆధార్ సెంటర్ అసలు నిర్వాహకడు వినయ్ కుమార్ అనే వ్యక్తి స్థానికంగా ఉండడని అతను వైజాగ్ లో ఉంటాడని ఇక్కడ వేరే వారికి ఇవ్వడంతో వారు తమ ఇష్టం వచ్చినట్లుగా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.
ఆధార్ సెంటర్ లను తనిఖీ చేయని అధికారులు.
జిల్లావ్యాప్తంగా ఆధార్ సెంటర్లను ఆధార్ జిల్లా అధికారులు తనిఖీలు చేయవలసి ఉండగా అధికారులు మాత్రం తనిఖీలు చేయక, రికార్డులను పరిశీలించకపోవడంతో ఆధార్ సెంటర్ల నిర్వాహకులు తమ హిస్టారీతిగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఆధార్ సెంటర్లో ఈ అక్రమ వసూలు జరుగుతున్న ప్రైవేటు వ్యక్తికి అగ్రిమెంట్ ఇచ్చినా బిఎస్ఎన్ఎల్ అధికారులు కానీ ఆధార్ సెంటర్ జిల్లా అధికారులు కానీ తనిఖీలు చేయకపోవడంతో నిర్వాహకులు అందిన కాడికి ఆధార్ అప్డేట్ కు వచ్చిన వారి నుండి దండుకుంటున్నారు. ఇందులో బిఎస్ఎన్ఎల్ అధికారుల వాటా ఎంత ? జిల్లా ఆధార్ సెంటర్ తనిఖీ చేసే అధికారి వాటా ఎంత అని అనుమానాలను సైతం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# మేము ఎన్ని రోజులు ప్రభుత్వ అభివృద్ధికి దూరంగా ఉండాలి సారూ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా గాంధారి మండల్ రామ లక్ష్మణ పల్లె ఒక మారుమూల పల్లెటూరు మా గ్రామం ఎన్ని రోజులు ప్రభుత్వ అభివృద్ధికి దూరంగా ఉండాలి ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది ఎమ్మెల్యేలు వచ్చిన మమ్మల్ని గుర్తించరా అంటూ ఆ గ్రామ ప్రజల ఆవేదన, రోడ్లు లేవు, సీసీలు లేవు డ్రైనేజీలు కరువు అగ్గిపెట్టె, అవసరమైన రెండు కిలోమీటర్ల దూరం నడవాల్సిందే పట్టించుకోని అధికార యంత్రాంగం, గాంధారి మండల కేంద్రంలోని ఓ మారుమూల గ్రామం రామలక్ష్మణ పల్లి, ఆ ఊరికి ఎవరు పోరు. ఈ కాలంలో అలాంటి ఊరు ఉందా అని అందరూ ఆశ్చర్య పోవాల్సిందే, ఆ గ్రామం ఎక్కడో కాదు కామారెడ్డి జిల్లాకి సరిగ్గా 30 కిలోమీటర్ల దూరంలోనే ఉంది వివరాల్లోకి వెళితే గాంధారి మండలంలోని ఓ చిన్న గ్రామమైన రామలక్ష్మణ పల్లి జిపి, పరిధిలోని అన్ని సమస్యలే ఉన్నాయి ఆ గ్రామంలో నీళ్ల ట్యాంకు ఉన్న ఒక్కరోజు కూడా తాగునీరు సరపర కాదు ఆ నీళ్లు కూడా ఒక్కొక్క ఇంటికి రెండు నుంచి నాలుగు బిందెలు నీళ్లు వస్తే అదృష్టమే ఈ విషయమై జిపి పై అధికారి లైన మండల ఎంపీడీవో, ఎంపీవో, దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లిన సమస్య తీరడం లేదంటున్నారు. గ్రామంలో బోరు బావులు లేక మిషన్ భగీరథ ద్వారా మాత్రమే నీరు సరఫరా అవుతుంది, అనుకున్న సమయంలో ఆ గ్రామ ప్రజల దురదృష్టము ఏదో కానీ అది కూడా లేదు గత పోయిన సంవత్సరం సర్పంచుల హయాంలో అటు ఇటుగా కొంత మట్టుకు సమస్య ఆ గ్రామ సర్పంచ్ తీర్చే ప్రయత్నం చేశారు. సర్పంచులు పదవి కాలం ముగిసిన నాటి నుండి ఇప్పటివరకు గ్రామపంచాయతీకి సంబంధించిన ఏ ఒక్క అభివృద్ధి పనులు ఆ గ్రామానికి లేవు కనీసం తాగదామంటే బిందెడు నీరు లేదంటే నమ్ముతారా. ప్రతి యొక్క పనికి గాంధారి మండల కేంద్రానికి వెళ్లవలసి ఉంటుంది రామలక్ష్మణ పల్లి గ్రామం నుండి రోడ్డు గాందారికి లేక వెళ్లాలనుకునే చోధకులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కొక్క పరిస్థితిలో రైతులు కాలినడకల వెళ్లాల్సి వస్తుంది ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి మాకు రోడ్డు వేయాలని వినతి పత్రాలు సమర్పించాము అని స్థానిక గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే స్పందించి ఆ గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా అడుగులు వేస్తున్నారని ఆ గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అప్పటికి ఆ గ్రామంలో పుట్టడమే మా దురదృష్టం అంటూ గ్రామ ప్రజలు బాధపడుతున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి గుండా ఎటుగా వెళ్లిన దుమ్ము దులికి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలైతేనేమి కాలినడకన వస్తున్న చోదకులు అసలే కనపడరు అంటే నమ్ముతారా కనుక గ్రామస్తుల విన్నపం ఏమిటంటే బి ఆర్ ఎస్ పార్టీ ఉన్నప్పుడు ఆ పార్టీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్. తన గ్రామం వరకే రోడ్డు వేసుకొని మా గ్రామాన్ని మర్చిపోయారని ఆవేదన చెందుతున్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే మదన్మోహన్ స్పందించి నల్ల మడుగు, గ్రామం నుండి గాంధారి వరకు రోడ్డు వేయించాలని అలాగే రామలక్ష్మణ పల్లి, గ్రామాన్ని దృష్టిలో పెట్టుకొని వాడవాడకు సిసి రోడ్లు సాంక్షన్ చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వేడుకుంటున్నారు. చూద్దాం ఈసారైనా మా గ్రామ సమస్యలపై ఏ అధికారైన స్పందిస్తారా లేదా అనేది అని అంటున్నారు. దీనిని బట్టి పై అధికారులు వెంటనే స్పందించి ఆ గ్రామానికి కనీస సౌకర్యాలు రోడ్డులైతేనేమి గ్రామంలో ఉన్న ప్రజలకు త్రాగునీటి సమస్య అయితే నేమి గ్రామ కాలనీలకు సీసీ రోడ్డులైతేనేమి మంజూరు చేసి ఆ గ్రామ తీర్చే విధంగా ప్రయత్నం చేసి గ్రామంలో ప్రజలు ఉన్నారని గుర్తించే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. అనే గ్రామ ప్రజలు అధికారులను యంత్రాంగాన్ని కోరుకుంటున్నారు.

# ఏక్తా యాంటీ కరప్షన్ రాష్ట్ర అధ్యక్షులుగా మీర్ బర్కత్ అలీ హష్మిన్



నీలగిరి వార్త హైదరాబాద్
ఏక్తా యాంటీ కరప్షన్ సంస్థ ఆల్ ఇండియా చీఫ్ జనరల్ సెక్రటరీ కె అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏక్త యాంటీ కరప్షన్ నూతన అధ్యక్షులుగా మీర్ బర్కత్ అలీ హష్మిన్‌ను ఎన్ను కోవ డం జరిగింది. ఈ సం దర్భంగా కె.అబ్దుల్ రెహమాన్ మా ట్లాడుతూ ఏక్త యాంటీ కరప్షన్ కు తెలంగాణ రాష్ట్రంలో ఆదరణ పెరు గుతున్న నేపథ్యంలో మీర్ బర్కత్ అలీ హష్మిన్‌ను అధ్యక్షులుగా ఎన్నుకోవడం హర్షనీయంగా ఉందన్నారు. మీర్ బర్కత్ అలీ హష్మిన్ మాట్లాడుతూ ఏక్తా యాంటీ కరప్షన్ సంస్థ తన పై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నుకొన్నందుకు సంస్థ పెద్దలకు ధన్యవాదములు తెలి పారు. సంస్థ అభివృద్ధి కొరకు, పేద మధ్య తరగతి ప్రజల సమ స్యల పరిష్కారం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏక్తా యాంటీ కరప్షన్ ఆంధ్ర రాష్ట్ర ఇంచార్జ షేక్ నాసిర్ అహ్మద్, తమిళనాడు రాష్ట్ర ఇన్చార్జ షేక్ మహబూబ్ బాషా, నెల్లూరు జిల్లా సెక్రటరీ జి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన యం. రాజేష్ చంద్ర

**2015 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అధికారి.**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త
జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన యం రాజేష్ చంద్ర ఐపీఎస్. తెలియజేసారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన యం. రాజేష్ చంద్ర సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సింధు శర్మ నుండి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలుసుకోని పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (101) ఫిర్యాదులు అందాయి.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ కులగణన సర్వే ఎఫెక్ట్ తోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు బీసీలుగా ఎమ్మెల్సీల అవకాశం లభించింది

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
కాంగ్రెస్ సీపీఐ బిఆర్ఎస్ పార్టీ ఏదైనా ఎస్సి ఎస్టి లతో పాటు బీసీ లకు ఐదు ఎమ్మెల్సీ లుగా రావడం పై బీసీ మంత్రిగా స్వాగతం తెలుపుతున్నాను అందరూ ఐక్యంగా ఉండి 42 శాతం రిజర్వేషన్ తో పాటుగా సామాజిక ఆర్థికంగా రాజకీయ అంశాల్లో ఎదగాలి పేద విద్యార్థులు చదువుకునే ఎస్సి ఎస్టీ బీసీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఒక్కో హాస్టల్ 200 కోట్లతో 55 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 11 వేల కోట్లతో మంజూరు చేయడం సంతోషం విప్లవాత్మక మైన నిర్ణయం సిఎం ఉప ముఖ్యమంత్రి మంత్రులకు ధన్యవాదములు తెలుపుతున్నాను బలహీన వర్గాలకు ఎమ్మెల్సీ సీట్లు కేటాయించడం పై అన్ని పార్టీల నాయకత్వాలలు కూడా ధన్యవాదము అని తెలిపారు

## రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురుస్తూ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు తీసుకెళ్ళాలని ఆ వేములవాడ రాజన్న ఆశీర్వాదం ఇవ్వాలన్నారు. వేములవాడ అభివృద్ధి కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెళ్లే బలాన్ని కూడా ఇవ్వాలని వేడుకున్నారు కోడె మొక్కలు చెల్లించారు రాజన్న ఆలయ అధికారులు పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేశారు ఇచ్చట ఈవో వినోద్ రెడ్డి పిఆర్ఓ అశోక్ కుమార్ ప్రధాన అర్చకులు సురేష్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కార్యదర్శి పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

. పలుమార్లు మురికి కాలువ అపరిశుభ్రంగా ఉందని చెప్పిన లెక్కచేయని కార్యదర్శి నవీన్ రెడ్డి
. డెంగ్యూ వ్యాధి సోకి లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకున్న యువకుడు
. కొన ప్రాణంతో పోరాడి బ్రతికిన యువకుడు అంబాల రాహుల్ గాంధీ



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆ రోజుల్లో పెద్దలు చెప్పిన మంచి సామెత వాస్తవమైనప్పటికీ నేటి సమాజంలో భిన్నంగా కొనసాగుతున్న అలా పలుమార్లు మురికి కాలువ అపరిశుభ్రంగా ఉందని దోమలు రాకుండా మురికి కాల్వ శుభ్రం చేపించమని వల్బాపూర్ కార్యదర్శి నవీన్ రెడ్డికి విన్నవించుకున్న పట్టించుకో లేదు అని చివరికి దోమల వలన డెంగ్యూ వ్యాధి సోకి తెల్ల రక్త కణాలు తగ్గడం చివరికి అనారోగ్యానికి గురై లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని కొన ప్రాణంతో బ్రతికి ఉన్నానని చెప్పారు ఎల్కతుర్తి మండలం వల్బపూర్ గ్రామానికి చెందిన యువకుడు అంబాల రాహుల్ గాంధీ ఇప్పటికీ అదేవిధంగా మురికికాలువ ఉందని ఏమైనా ఖర్చులకు కావాలంటే నా వ్యక్తిగతంగా సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపిన కూడా లెక్క చేయనటువంటి కార్యదర్శి నవీన్ రెడ్డి పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని అపరిశుభ్రంగా ఉన్నటువంటి మురికి కాలువను తక్షణమే శుభ్రం చేయించి ప్రజలు రోగాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై అధికారులపై ఉందని తెలిపారు.

## సిరిసిల్లలో బీసీ సాధికారత సంఘం కార్యాలయం ప్రారంభించిన పొలాస నరేందర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీసీ సాధికారిత సంఘం బలోపేతానికై కమిటీల ఏర్పాటు
బీసీ సాధికారిత సంఘం పక్షాన సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ సంఘ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి సిరిసిల్ల పట్టణ ప్రధాన కమిటీ యువత కమిటీ మహిళా కమిటీలను ప్రకటించి వారికి నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అందజేశారు. సమావేశాం కంటే ముందుగా సంఘం కార్యాలయాన్ని నరేందర్ ప్రారంభించారు నూతన కమిటీలను ఉద్దేశించి పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు సంఘ కమిటీలు పారదర్శకంగా పటిష్టవంతంగా పనిచేయాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య మాట్లాడుతూ బీసీలు జనాభా ప్రాతిపదిక పైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని అందుకు సరిపడా నిధులను బడ్జెట్లో కేటాయించాలని ముఖ్యంగా బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా ఎదుగుదల చెందుటకు ప్రభుత్వాలు కృషి చేయాలని బాలయ్య కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీసీల జనాభా ప్రకారంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని గత ఎన్నికలలో బీసీలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు జిల్లా యువత అధ్యక్ష కార్యదర్శులు అంకారపు మహేష్, గుజ్జె శివరామ్ లు మాట్లాడుతూ నిరుద్యోగ బిసి యువతకు ఉద్యోగాలు ఇతర ఉపాధి అవకాశాలు విద్యలో పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్ షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ వంటి బకా



యిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సంక్షేమం కొరకు బీసీ జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని అన్ని రంగాలలో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుజ్జె తార ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశం పత్తిపాక పద్మ, ఆడెపు చంద్రకళ మరియు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య జిల్లా నాయకులు గోశిక శ్రీనివాస్ మరియు బీసీ నేత కందుకూరి రామ గౌడ్ నూతనంగా ఎన్నిక కాబడ్డ పట్టణ గౌరవాధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్ పట్టణ అధ్యక్షులు గుజ్జెశివరాం పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కని రవి యువత కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అన్నారపు వేణుగోపాల్ వెల్దండి సాయి కృష్ణ మరియు మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వంకాయల కావ్య కొత్వాల్ ప్రమీల ఉపాధ్యక్షులుగా చింతకుంట పద్మ మరియు కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పేద మహిళకు కుట్టు మిషన్ అందజేసిన శైలేష్ గుప్తా

### ఆర్థిక స్వావలంబనతోనే మహిళల అభివృద్ధి సాధ్యం..






కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా చెందిన మహిళకు కుట్టు మిషన్ అవసరమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఆర్యవైశ్య నాయకులు వందనపు శైలేష్ గుప్తాను సంప్రదించడంతో వెంటనే స్పందించి మనుగుల కుమారికి కుట్టుమిషన్‌ను హైదరాబాద్‌లో అందజేయడం జరిగింది. ఈ సందర్భగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ఆర్థిక స్వాలంబనతోనే సాధ్యమవుతుందని, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి మార్గాలతో ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో కూడా మహిళల అభ్యున్నతి కోసం వారికి కుట్టుమిషన్లను అందజేసిన వందనపు శైలేష్ గుప్తాను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్య మహిళా నాయకురాలు ఉప్పల శారద మాట్లాడుతూ పేద మహిళ కోసం కుట్టు మిషన్ అందజేయడం శైలేష్ గుప్తా కు ఉన్న సామాజిక బాధ్యతకు నిదర్శనమని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉప్పల శారద కు ప్రత్యేక కృతజ్ఞతలను శైలేష్ గుప్తా తెలియజేశారు.

## జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ చంద్ర

### 2015 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన యం రాజేష్ చంద్ర ఐపీఎస్. తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన యం. రాజేష్ చంద్ర సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సింధు శర్మ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా




కలుసుకోని పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 8072 మంది విద్యార్థులకు గాను 7921 మంది విద్యార్థులు హాజరు కాగా, 151 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 6792 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 6683 మంది హాజరు అయ్యారని, 109 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 1280 మందికి గాను 1238 మంది హాజరు కాగా 42 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన నూతన ఎస్పీ రాజేష్ చంద్ర





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారిగా భాద్యతలు తీసుకున్న జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, పట్టణ పోలీస్ స్టేషన్ నీ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, నేరాలు జరుగుతున్న తీరు, ఫిర్యాదుదారులతో ప్రవర్తించే విధానం, పోలీస్ స్టేషన్ ఆవరణను, కమాండ్ కంట్రోల్ రూం నీ, సమస్యాత్మక మరియు ముఖ్యమైన ప్రాంతాలను గురించి అడిగి తెలుసుకోవడమే కాకుండా, పోలీసుల పనితీరును మెరుగు పరుచుట కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేసినారు. అంతేగాక పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాలను ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్, సిఐ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి పరిశీలించారు.

## రాజన్న సేవలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు అందర్నీ చల్లంగా చూడు స్వామి అంటూ స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారి వెంట ఫోటోకాల్ ఏఈఓ జి అశోక్ ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ లు ఉన్నారు.

## మంత్రి పొన్నం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలసిన ఎస్పీ

### నూతన జిల్లా ఎస్పి గీటి మహేష్ బాబాసాహెబ్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీవలే బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా కు వచ్చిన నూతన జిల్లా ఎస్పి గిటి మహేష్ బాబాసాహెబ్ ఆదివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఇక్కడ ఏ.ఎస్పి శేషాద్రి రెడ్డి సిఐ వీరప్రసాద్ ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### హెూలీ క్రాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్




నీలగిరి వార్త, హుజూర్ నగర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని హెూలీ క్రాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మాడుగుల ఉదయ్ కుమార్ అన్నారు. హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల సూర్యాపేటలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా యోగా పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన సి హెచ్ ఓ పద్మను శాలువా, మెమెంటోతో సన్మానించారు.అనంతరం మాడుగుల ఉదయ్ శర్మ మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నేటి సమాజంలో ప్రభుత్వ, ప్రైవేట్, రాజకీయ,పారిశ్రామిక రంగాల్లో ఎంతో మంది మహిళలు తమ ప్రతిభ చాటుతున్నారని కొనియాడారు.ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకుని ఆచరిస్తున్నాయని,యోగాతో మానసిక, శారీరక వికాసం కలుగుతుందని అన్నారు. పి హెచ్ సి వైద్యుడు డాక్టర్ యశ్వంత్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి మగవాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందని,తల్లి, చెల్లి,భార్య,స్నేహితురాలు ఇలా అన్ని బాధ్యతలు మోస్తూ సమాజాన్ని ముందుకు నడిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ పద్మ, పి హెచ్ ఎన్ ఓ నూర్జహాన్ బేగం,సూపర్ వైజర్ పద్మ,ఇందిరాల రామకృష్ణ,రత్న మేరి,యరగాని శివ,జి.రమేష్,ప్రియాంక విజయశ్రీ,ఝాన్సీ,ఆశా కార్యకర్తలు, హెూలీ క్రాస్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు గుండు ఉపేందర్,చిడిపి పుష్పరాజ్,ఎం. వెంకటయ్య,వినోదరావు తదితరులు పాల్గొన్నారు.

## తాటి కోల్ ఇసుక రీచ్ ప్రభుత్వ అనుమతి రద్దు చేయాలని ఆర్డీవోకు వినతి పత్రం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలం తాటికొల్ గ్రామంలో ఇసుక రీచ్‌కు ప్రభుత్వం అనుమతి అట్టి అనుమతిని రద్దు చేయాలనీ దేవరకొండ ఆర్డీవోకి తాటి కోల్ గ్రామస్తులు వినతిపత్రం అందించారు. గతంలో కూడ 2018లో ఇలాగే టీఎస్ఎండిసివారు ప్రైవేట్ వ్యక్తి ఇసుక రవాణకు అనుమతి గ్రామస్తులు అందరు ఏకమై అడ్డుకోవడం జరిగింది.ఆ సందర్భంలో గ్రామంలోని 14 మంది యువకులపై అక్రమ కేసులు కూడ పెట్టడం జరిగింది ఇప్పటి వాళ్లు కోర్ట్ చుట్టూ తిరుగుతున్నారు.ఇవ్వన్నీ తెలిసిన ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులను సంప్రదించకుండనే, తప్పుడు సర్వేలతో ఇసుక రవాణకు అనుమతి ఇవ్వడం జరిగింది.వాగు మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు రోడ్డు మీద పడడం జరుగుతుంది.అలాగే గ్రామ ప్రజల సాగు కి త్రాగు కి ప్రధాన నీటి వనరు అయినా వాగులో ఇసుక రవాణా చేస్తే భూగర్భ జలాలు తగ్గి తీవ్ర కరువు పరిస్థితులు ఎదుర్కోవాలిసి వస్తుంది.కావున ఇసుక రవాణాను వెంటనే నిలిపివెయ్యాలని గ్రామ ప్రజలందరం ప్రభుత్వన్ని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు గోపాల్ గౌడ్, పబ్బు సైదులు గౌడ్, చల్ల మల్ల విజయ్, చల్ల మల్ల అంజయ్య, జూలూరు శ్రీను, సయ్యద్, జూలూరు ధనరాజ్, పలుస అంజయ్య, జూలూరు పండు, జూలూరు బాలనారి, తదితరులు పాల్గొన్నారు.

## గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కార్యవర్గ సమావేశం




దేవరకొండ నీలగిరి వార్త

గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కార్యవర్గ సమావేశం దేవాలయంలో సోమవారం అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు హాజరు కాగా పీఎస్టీలు జమ ఖర్చులను కార్యవర్గానికి అందించారు ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆలయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం కోసం దాతల సహకారం అవసరమని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ పరంగా అందిన నిధులతో అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అలంపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాధికారి శిరందాసు కృష్ణయ్య, పానుగంటి మల్లయ్య, ఇమ్మడి భద్రయ్య, సముద్రాల ధనంజయ, అనబోలు శ్రీనివాస్ రెడ్డి, బెజవాడ శేఖర్, బొడిగె రవీందర్ గౌడ్, నక్క వెంకటేష్, చీదెళ్ళ వెంకటేశ్వర్లు, దొడ్డి సుధాకర్, రామాచారి ,వనపర్తి మురళి, కర్నాటి జనార్ధన్, కుంచకూరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్టులను బంద్ చేయడం తగదు

### తెలంగాణ రైతుసంఘంజిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 10



మునగాల:నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఎత్తిపోతల పథకంలో వారాబంధి పేరుతో నీటిపారుదల అధికారులు బలవంతంగా లస్కర్లతోమోటార్లుబంద్ చేయడం సరైనది కాదని తెలంగాణ రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరెంటు సక్రమంగా రాక, తరచూ మోటార్ల రిపేరు కారణంగా చివరి ఆయకట్టు రైతాంగానికి నీరు అందక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మోటార్లను బంద్ చేయించడం సరైంది కాదని వెంటనే ఎన్ఎస్ పి అధికారులు, ప్రభుత్వం జోక్యం చేసుకొని లిఫ్టులు నడిచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. లిఫ్టులు బంద్ చేయడం మూలంగా పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్టులను పాత పద్ధతిలో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని కొక్కిరేణి లిఫ్టును బంద్ చేశారని వెంటనే లిఫ్టులను పునరుద్ధరించి ఈ ప్రాంత రైతాంగాన్ని కాపాడాలని కోరారు.

## సరైన వారికే దక్కిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్



నీలగిరి వార్త, కొండమల్లెపల్లి:

రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నలగొండ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు యేకుల సురేష్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేదిగా ఉందని అన్నరు. ఎమ్మెల్సీల విషయంలో సామాజిక న్యాయం పాటించి పార్టీ కోసం పనిచేసిన వారికి ఉద్యమకారులకు, మహిళలకు సరైన గుర్తింపునిచ్చిందన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పోరాటం చేసి ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి వెన్నుముఖగా ఉండి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నో చర్చావేదికలలో పాల్గొని ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీకి జీవం పోస్తూ కాంగ్రెస్ పార్టీ అంటే దయాకర్ అన్నట్టుగా పార్టీ ఉనికిని రాష్ట్రంలో ఉత్తేజపరిచి రాజ్యాంగ పర సిద్ధాంతాల కోసం,రాహుల్ గాంధీ సిద్ధాంతాల కోసం అహర్నిశలు కష్టపడి 2024 లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తన వంతుగా ఎమ్మెల్యే సీటును కూడా వదులుకొని తన వంతుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చేందుకు ప్రయత్నించిన అద్దంకి దయాకర్ ను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా అవకాశ ఇవ్వడం తో పార్టీ తన చిత్తశుద్ధిని తెలియపరిచింది. ఈ నియామకంతో కాంగ్రెస్ పార్టీ పక్షాన పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికైనా పార్టీ గుర్తించి వారి వెన్నంటే ఉంటుందని పార్టీకోసం పనిచేసే నాయకులకి, కార్యకర్తలకు బరోసా కల్పించిందని అన్నారు. అదేవిధంగా పార్టీ కోసం పని చేసి పార్టీ బలోపేతానికి కృషిచేసిన గిరిజన నాయకుడు, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ కు ఎమెల్సీగా అవకాశం కల్పించడం పట్ల గిరిజనుల కోసం పరితపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కూడా గిరిజనులంతా ఈరోజు పార్టీ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మరియు ఉద్యమంలో క్రియాశీలకంగా ఉన్న మహిళా విజయశాంతి గారు టిఆర్ఎస్, బిఆర్ఎస్ కుటుంబ పాలన వల్ల సరైన గౌరవం దక్కలేదని కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఉద్యమకారులకు, మహిళలకు చట్టసభల్లో అవకాశాలు కల్పించే విధంగా ఎమ్మెల్సీగా విజయశాంతిని ఎంపిక చేయడం కూడా కాంగ్రెస్ పార్టీ అందరి కోసం పనిచేసే పార్టీ అని రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైందని కావున కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఈ ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం అందరికీ సరైన న్యాయం అందుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంతో దేశ అభివృద్ధి ఎంతో కుంటుపడిందని దేశం అభివృద్ధి చెందాలంటే దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా దేశంలో అధికారంలోకి వస్తుందన్నారు. రానున్న కాలంలో దేశ అభివృద్ధి దశ దిశ మార్చేది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని వారు తెలిపారు.

## నకిలీ డిఎస్పినీ అరెస్ట్ చేసిన సూర్యాపేట పట్టణ పోలీసు

### ఉద్యోగాలు ఇప్పిస్తానని అమయాక యువత నుండి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ డిఎస్పి. అరెస్ట్ చేసి 18 లక్షల నగదు, ఒక కారు, పోలీస్ యూనిఫాం, 2 డమ్మీ మ్యాన్ ప్యాక్ లు స్వాధీనం.



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఉద్యోగం ఇస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ డిఎస్పి ని సోమవారం నాడు సూర్యాపేట పట్టణ పోలీసులు అరెస్టు చేశారు.
జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ కేసు వివరాలను వెల్లడించారు. సోమవారం మార్చి 10 వ తేదిన స్థానిక శ్రీ గ్రాండ్ హెూటల్ నందు ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉన్నాడు అనే హెూటల్ యాజమాన్యం ఇచ్చిన సమాచారం పై వెంటనే శ్రీ గ్రాండ్ హెూటల్ కి వెళ్ళి అక్కడ ఉన్న వ్యక్తిని అదుపు లోకి తీసుకొని బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అతనిని విచారించగా అతని పేరు బతుల శ్రీనివాస్ రావు 35 సం,,లు, నివాసం: మట్టపల్లి గ్రామం, మటంపల్లి మండలం అని తెలుపుతూ తనను తాను డిఎస్పి గా పరిచయం చేసుకొని అమాయకమైన నిరుద్యోగులకు పోలీస్ డిపార్ట్మెంట్ లో, సివిల్ సప్లయ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి వారి వద్ద డబ్బులు తీసుకొని జల్సాలకు ఖర్చు పెట్టుకుంటాడని చెప్పాడు. గతంలో ఇతని పై మటంపల్లి, రాజముండ్రి 2 టౌన్, నర్సరావుపేట రూరల్, త్రిపురాంతకం, మెడికొండూర్ మరియు మార్కాపురం లలో 2022 ఇదే విధంగా మోసం చేయడం తో కేసులు అయినవి. జైల్ కి వెళ్ళి బెయిలు పై వచ్చి సెప్టెంబర్ -2024 నుండి మరలా కొంత మందిని ఆటో డ్రైవరు ల ద్వారా, మంగలి షాపుల ద్వారా కొంత మంది కి డిఎస్పి గా పరిచయం చేసుకుంటాడు. అదే విధంగా కోదాడ లో ఒక అమ్మాయికి ఎస్ ఐ ఉద్యోగం ఇప్పిస్తానని ఆమె వద్ద రూ. 36,00,000/- (ముప్పై ఆరు లక్షలు), ఎపి లోని మార్టూరు కి చెందిన వ్యక్తి వద్ద కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తానని అతని వద్ద కొంత మరియు గురజాల కి చెందిన వ్యక్తి వద్ద జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు లు తీసుకొని తన జల్సాలకు ఖర్చు చేసుకోగా కోదాడ కి చెందిన అమ్మాయి ఎస్ ఐ ఉద్యోగం కోసం ఇచ్చిన డబ్బులలో మిగిలిన డబ్బులు రూ. 18,00,000/- ( పద్దెనిమిది లక్షలు )అతని వద్ద నుండి రికవరీ చేశారు. అతనిని రిమాండ్ కి పంపారు.
ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ కనబరిచిన పివి రాఘవులు సూర్యాపేట పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఇ సైదులు ఎస్ ఐ పి, క్రైమ్ టీమ్ విద్యాసాగర్, కృష్ణ, కరుణాకర్, సైదులు, మధులను బసూర్యాపేట జిల్లా ఎస్పి అభినందించారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధూళిపాల శ్రీనివాస్ నియామకం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ధూళిపాల శ్రీనివాసరావు నియమిస్తూ హైదరాబాదులోని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండా దేవి పటేల్ మున్నూరు కావ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాజినేని రాజేందర్ గారు.మున్నూరు కాపు సంఘం హైదరాబాద్ నగర అధ్యక్షులు ఆర్ వి మహేందర్ కుమార్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ధూళిపాల శ్రీనివాసరావు మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడిగా, జిల్లా స్థాయిలో పనిచేస్తూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు సంపాదించారన్న విషయాన్ని చర్చించి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా నియమించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈరోజు నుంచి శ్రీనివాసరావు గారిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నామన్నారు. అనంతరం మున్నూరు కాపుల సమస్యలపై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో మున్నూరు కాపు ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందూరుకాపులకు కార్పొరేషన్ ఇస్తానని ప్రకటించి సొసైటీ చేసి ఇప్పటివరకు కార్పొరేషన్ ఫండ్స్ కనీసం 3000 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి బాల బాలికల హాస్టల్ కోసం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదు అన్నారు. క్యాబినెట్లో ముందూరుకాపులకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల పైగా మున్నూరుకాపులు ఉండగా 13 లక్షలు ఉన్నట్లు ప్రభుత్వం చూపిస్తుందన్నారు. మున్నూరు కాపుల బలం నిరూపణ కొరకు హైదరాబాదులో ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో మున్నూరు కాపుల బరోపేతం కోసం తన శక్తి మేరకు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో ఆవుల కిరణ్ పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమం

### నివాళులు అర్పించిన నాయకులు



నీలగిరి వార్త, సూర్యాపేట:-

నిమ్న కులాల వారు చదువుకునే పరిస్థితులు లేని కాలంలో మహాత్మా జ్యోతి రావు పూలె పాఠశాలలను స్థాపించి బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించారని, ఆయన భార్య సావిత్రి భాయి పూలెను విద్యావంతురాలిని చేసి, దంపతులు ఇద్దరూ సమాజ సేవ కోసం తమ జీవితాలను అంకితం చేశారని బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నర్సింహ అన్నారు.
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సం ఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ ఆధ్వర్యంలో సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చలమల్ల నర్సింహ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే పాఠశాలకు వెళుతుంటే అగ్రవర్ణాల వారు ఆమెపై పేడను కొట్టి, రాళ్లతో కొట్టి అనేక రకాలుగా అవమాన పరిచినా కూడా అనేక కష్టనష్టాలను భరించి సావిత్రిబాయి పూలే మొక్కవోని ధైర్యంతో పాఠశాలకు వెళ్లేటప్పుడు అదనంగా ఇంకో చీరను బ్యాగులో పెట్టుకొని పాఠశాలకు వెళ్లిన తర్వాత పేడ కొట్టిన చీరను మార్చుకొని బడుగు బలహీన వర్గాల స్త్రీలకు విద్యను అందించిన మహా గొప్ప నాయకురాలు అని కొనియాడారు. తాము సంతానాన్ని కంటే స్వార్థం పెరుగుతుందని తద్వారా సమాజ సేవ చేయడానికి అడ్డంకి అవుతుందని భావించి సంతానాన్ని కనకుండా బీద బ్రాహ్మణ కులంకు చెందిన యశ్వంత్‌ను సాదుకోవడం దంపతులిద్దరూ కూడా అస్పృశ్యత నివారణకు, వితంతులకు పునర్వివాహములు చేయడం, సతి సహగమనాన్ని అరికట్టి బలహీన వర్గాల హక్కులకై అభివృద్ధికై నిరంతరం పోరాటాలు చేసి, ప్లేగు వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వసతిని కల్పించి స్వంతంగా వైద్యం చేసి తమ తుది శ్వాస వరకు సేవలు చేసి అదే ప్లేగు వ్యాధితో దంపతులు ఇద్దరు కూడా ఒకరి తర్వాత ఒకరు ప్రాణాలు అర్పించారని అన్నారు. అదేవిధంగా మనమందరం కూడా వారి ఆశయ సాధన కొరకు కృషి చేసిన నాడే వారికి మనం ఘనమైన నివాళులు అర్పించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో , బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్, దాసరి వెంకన్న యాదవ్ బత్తుల దశరథ, యలగందుల సుదర్శన్, పేరూరి రమణ, బైరు విజయకృష్ణ, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, కీర్తి వెంకటేశ్వర్లు, మిట్ట కోల యుగంధర్, కోడి లింగయ్య యాదవ్, పెద్ది శ్రీనివాస్, దోరేపల్లి రవి, జక్కుల రామచందర్ యాదవ్, యలగందుల వెంకటేశ్వర్లు, పున్న వెంకన్న, రాపోలు ఉపేందర్, పగిళ్ల వెంకన్న, ముషం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫాల్గుణ మాసం రెండవ సోమవారం ప్రత్యేక పూజలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-



పవిత్రమైన ఫాల్గుణ మాసంలో స్థానిక విశ్వనాథ స్వామి ఆలయం నందు ఉదయం 6 గంటల నుండి స్వామి వారికి , అభిషేకము అష్టోత్తర హారతి పూజలు మధ్యాహ్నం వరకు నిర్వహించామని కార్యనిర్వాహక అధికారి యం పి లక్ష్మణ రావు, ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు శంభో శంకర మహా దేవా అంటూ అభిషేకం పూజలో పాల్గొన్నారు. ఆలయానికి ప్రతిరోజు భక్తులు వచ్చి పూజలలో పాల్గొంటున్నారని ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ అన్నారు. అతి పురాతనమైన, మహిమాన్వితమైన శివాలయ దర్శనంతో భక్త కోటికి సర్వం శుభం లాభం కలుగుతుందని, మహా శివుని ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. అభిషేకాల అనంతరం స్వామి వారికి పూలమాలలతో అలంకరణ చేశారు. ఈ పూజలో ఆలయ సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు.

## 125మందికి కంటి పరీక్షలు.. 25మంది సర్జరీకి సిద్ధం



నాంపల్లి, నీలగిరి వార్త మార్చి,10):

ఈ నెల 9 ఆదివారం నాడు మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఐ క్యాంపు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ వారి శంకర ఐ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయించుకోగా, సమయం సరిపోక మిగిలిపోయిన వారు సుమారు 125మందికి సోమవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 23 మంది సర్జరీకి ఎంపిక చేయబడినారు. మిగతా వారికి గ్లాసెస్ త్వరలో అందించడం జరుగుతుందనీ వైద్యులు తెలిపారు. అలాగే ఇంత పెద్ద ఎత్తున మండలంలోనీ 32 గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా మరెన్నో ఇలాంటి క్యాంపులు నిర్వహించి, అన్ని రకాల ఆరోగ్య సేవలు అందజేస్తామని మరొకసారి మీ ద్వారా తెలుపుచున్నాము.అదే విధంగా ఇంత పెద్ద కార్యక్రమానికి సహకరించిన నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులకు మరియు మహిళా నాయకులకు, వాలంటీర్లకు, కార్యకర్తలకు, పోలీస్ సిబ్బందికి నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మరియు అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు మరియు దోటి పరమేశ్,నేతల్ల కొండల్, బిరుదోజు ఉషా, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలి

### ఎండిన పంట పొలాలకు ఎకరానికి 3000 వెయ్యిల రూ నష్టపరిహారం అందించాలని డిమాండ్ రైతుసంఘంరాష్ట్రనాయకులు సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 10

మునగాల:కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతుసంఘంరాష్ట్రనాయకులు, మండల సిపిఎంపార్టీకార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ తలపెట్టినపోరుబాట కార్యక్రమంలో భాగంగా నేలమర్రి ,ఈదుల వాగుతండా గ్రామాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మండలకేంద్రంలో అమరవీరుల సంస్మరణ భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాథన్ కమిషన్ అమలు చేసి రైతులను ఆదుకోవాలి అయన కొరారు,ఎండిన పంట పొలాలకు 3000 రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలైనా పేదవారికి ఒరిగిందేం లేదని ఆయన అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఎండిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలని లేకుంటే పెద్ద ఎత్తున రైతులతో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో, సిపిఎంజిల్లాకమిటీ సభ్యులు బచ్చలికూర స్వరాజ్యం, మండలకమిటీసభ్యులు,కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, జగన్నాథపురం మాజీసర్పంచ్ వీరబోయిన వెంకన్న,సిపిఎం పార్టీ నాయకులు బట్టుపల్లి ఉపేందర్, మండవ వెంకటాద్రి, సురభి వెంకటనారాయణ,గోపయ్య, కృష్ణారెడ్డి,బ్రహ్మం, డివైఎఫ్ఐ,ప్రజా సంఘాలనాయకులు రైతులు తదితరులుపాల్గొన్నారు.

## వడ్డేపల్లిలో వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ 10వ శాఖ ప్రారంభోత్సవం





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వడ్డేపల్లి ప్రశాంత్ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ 10వ శాఖ సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం %మీూా% శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు మాట్లాడుతూ వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ బ్యాంకింగ్ రంగంలో అగ్రగామికగా నిలుస్తున్నది.1994 లో ఆవిర్భవించిన ఈ బ్యాంకు ఇప్పటి వరకు 400 కోట్లు టర్నోవర్ పూర్తి చేసుకున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, కొండేటి శ్రీధర్ హనుమకొండ జిల్లా %ఐజూ% సంజీవరెడ్డి, వరంగల్ జిల్లా %ఐజూ%ఎం నీరజ, జగన్మోహన్ రావు గారు బ్యాంకు డైరెక్టర్లు తోట సంపత్, ముందడ వేణుగోపాల్, పాపిరెడ్డి, కూరపాటి చంద్రమౌళి, గౌసుద్దీన్, పవన్, మందా స్వప్న శ్రీనివాస్, హరినాథ్, ఫౌండర్ డైరెక్టర్ ముత్తిలింగం పాలారం కృష్ణమూర్తి బ్యాంకు %జజుూ% సత్యనారాయణ రావు మరియు బ్యాంకు సిబ్బంది వ్యాపార ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి : జిల్లా కలెక్టర్



ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో మార్చి -10

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, పరిశీలించి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అన్నారు.సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బేతిని అప్పారావు చీపురికుంట చెరువు (సర్వే నెంబర్ 280 లో 6 ఎకరాల 1 గుంట)కు నిధులు కేటాయించి పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, రక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కోరగా మండల తహసిల్దార్, నీటి పారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రఘునాథ పాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్ రావు తన సంతకం ఫోర్జరీ చేసి సర్వే నెంబర్ 284 లో 38 గుంటల తప్పుడు డాక్యుమెంట్ తయారు చేసి పాస్ బుక్ పొందటంపై విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రఘునాథపాలెం మండలంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సింగరేణి మండలానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా సర్వే నెంబర్ 161 నందు ఉన్న పట్టా భూమిలో 1981 సంవత్సరంలో ఇల్లు కట్టుకొని ఉంటున్నానని, ఈ ఇంటి స్థలం నిషేదిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీసులో జిల్లా కార్యవర్గం రామినేని శ్రీనివాస్‌కి నివాళి



ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో మార్చి 1 0

జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గం.తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఉద్యోగ సంఘాల నేతగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి మృతి బాధాకరమని, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీసులో జిల్లా కార్యవర్గం రామినేని శ్రీనివాస్‌కి నివాళి అర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్,ఆయుష్ ప్రకాష్, సహాయ కార్యదర్శులు తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరి పెద్దినేని రాధా కృష్ణ,పబ్లిసిటీ సెక్రటరి ఎర్రమల్ల శ్రీనివాస్ , రుక్మరావు, బెజ్జంకి ప్రభాకరాచారి ,దిలీప్, మన్మధరావు, వెంకట్రావు, లెనిన్ మొదలగువారు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ జూడో పోటీలకు అర్హత సాధించిన అంధ విద్యార్థులు

### అంధ విద్యార్థులను అభినందించిన బల్దియా కమిషనర్

### జాతీయ స్థాయి జూడో పోటీల్లో సత్తా చాటిన అంధ విద్యార్థులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అంతర్జాతీయ స్థాయి జూడో పోటీలకు అర్హత సాధించిన అంధ విద్యార్థులను బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అభినందించారు.ఈ సందర్భంగా వరంగల్ లూయిస్ బ్రెయిలీ ఆదర్శ అంధుల పాఠశాల కు చెందిన యాజమాన్యం విద్యార్థులు సోమవారం ప్రధాన కార్యాలయంలో బల్దియా కమిషనర్ డా.అశ్విని తా నాజీ వాకడే ను కలిశారు.ఈ సందర్భం గా పాఠశాల బాధ్యులు మాట్లాడుతూ ఫిబ్రవరి 24-28 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని లక్నో లో జరిగిన 13 వ నేషనల్ పారా జూడో పోటీలకు అంధుల పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు జూడో పోటీలకు ఎంపికై అట్టి క్రీడల్లో పాల్గొని 5 గురు విజేతలుగా నిలిచి బంగారు వెండి కంచు పథకాలను సాధించడం జరిగిందని జి.వినోద్ కుమార్ పి.నాగరాజు అనే విద్యార్థులు మే 8-16 వరకు కజకిస్థాన్ దేశం లోని ఆస్తానా లో జరిగనున్న ప్రపంచ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భం గా కమిషనర్ విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ సాధించాలనే తపన ఉంటే వైకల్యం అవరోధం కాదని అంధ విద్యార్థుల సంకల్పం గొప్పగా ఉందని అంతర్జాతీయ స్థాయి లో రాణించి నగరానికి వన్నె తీసుకువచ్చారని మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని కమిషనర్ ఆకాంక్షించారు.అనంతరం క్రీడల్లో సాధించిన ట్రోఫీ మెడల్స్ ను కమిషనర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, పాఠశాల కరస్పాండెంట్ నలివేల కల్యాణి, మేనేజ్మెంట్ సభ్యులు మణిశంకర్ ,అంధ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 24/7ప్రజలకు అందుబాటులో వుంటూ సేవలందిస్తాం

### వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24/ 7 ప్రజలకు అందుబాటులో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు అదనపు డిసిపిలు పుష్పాగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ర%ఖు% నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతస పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొసం పనిచేస్తామని, ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కోంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందని, ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాల ను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీ లు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీ లు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది వున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి గార్లు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది.సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు (103)హొరాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలనిహొసంబంధిత అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రబీ సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కొనుగోలు మండలాల ప్రత్యేక అధికారులు సెంటర్ల ఇన్చార్జిలతో మరియు సంబంధిత అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి రవి సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మండలాల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు వచ్చినప్పుడు ధాన్యం స్టోరేజ్‌కి తారపల్లిలో అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సిందే వారు పేర్కొన్నారు. వారి ధాన్యాన్ని రోడ్లపైన ఆరబెట్టడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున రైతులు గమనించి వాటికోసం నిర్దేశించిన స్థలాలలో మాత్రమే దాన్ని ఆరబోయాల్సిందిగా సూచించారు. డాడీ క్లీనర్స్, హార్వెస్టర్స్, మీటింగ్ ఏర్పాటు చేసి వరి కోత వచ్చే సమయానికి మాత్రమే వరి కోతను కోయాలని రైతులకు అవగాహన కల్పించాల్సిందిగా ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డి సి ఓ నీరజ డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### ఈ నెలాఖరు వరకే 25 శాతం రాయితీతో గడువు

### వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారాదా, పి. ప్రావీణ్య



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్, నాన్ లేఅవుట్ పాట్ల యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య లు అన్నారు.సోమవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో వారు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్‌ఆర్‌ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్‌ఆర్‌ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించు కొనేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయితితో ఈ నెలాఖరు (మార్చి 31) వరకే ప్రభుత్వం గడువు కల్పించిందని అన్నారు. గడువు పొడగింపు ఉండదని, కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిలరు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచార అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.

నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెల్లించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు.ఈ సందర్భంగా ఎల్‌ఆర్‌ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు, కమిషనర్ నివృతి చేశారు.ఈ సమావేశంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్,జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి, సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు, టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ కమీషనరేట్ సి పి ఆదేశాల మేరకుషీ టీమ్స్ %వా×% విద్యాసాగర్ పట్టణం లోని కాకతియ పారామెడికల్ కాలేజీ లో షీ టీమ్స్ డ్రగ్స్ సైబర్ నేరాలపైన షీ టీమ్స్, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదిషీ టీమ్స్ %వా×% విద్యాసాగర్ మాట్లాడుతూ షీ టీమ్స్ సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలి పారు.ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దుఅన్నారు బ్యాంక్ ఖాతా %ూువీ% కార్డ్ వివరాలు %ూూ%వివరాలు ఇతరులకు తెలపవద్దుని చెప్పారు ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని తెలిపారు మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు సైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపుల పై100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇవ్వలని తెలిపారు మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారువ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నా రు. వ్యక్తిగత ఫోటోలను %ఇూ% లుగా పెట్టుకోవద్దని చెప్పారు మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమిం చొద్దు అని అన్నారుయువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు పుట్టినతేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారుసామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనపాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం నందు కాక తియ పారామెడికల్ కళాశాల సిబ్బంది, షీ టీమ్స్ %వా×% విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ సూర్య నారాయణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ ఉపాధ్యాయునిలు, 300 సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే బోర్డు చైర్మన్‌తో ఎంపీ వద్దిరాజు భేటీ

### - ఖమ్మం రైల్వే సమస్యలపై వినతి

ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరోమార్చి, 10 :



ఖమ్మం జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, ఇతర సమస్యలపై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని రైల్ నిలయంలో జరిగిన ఈ భేటీలో ఎంపీ రవిచంద్ర రైల్వే సమస్యలను ప్రస్తావించారు. పలు స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు.. కొత్త ప్లాట్ ఫాం లను విస్తరించడం, కోవిడ్ కు ముందు రద్దు చేసిన రైళ్ల పునరుద్ధరణ, అదనపు హాల్టింగ్ లు, కొత్త రైళ్ల మంజూరు వంటి ప్రధాన సమస్యలపై బోర్డు చైర్మన్ తో చర్చించారు. ఎంపీ రవిచంద్ర ప్రస్తావించిన సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని బోర్డు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఆయన బోర్డు చైర్మన్ కు విజ్ఞాపన అందజేశారు.

## విజయవంతంగా ముగిసిన ఎల్.ఆర్.ఎస్. అవగాహన సెమినార్.... జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు



ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో మార్చి -10:

ఖమ్మం జిల్లాలో ఎల్.ఆర్.ఎస్. పై ఏర్పాటు చేసిన అవగాహన సెమినార్ విజయవంతంగా ముగిసిందని జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు తెలిపారు. సోమవారం ఖమ్మం జెడ్పి సమావేశ మందిరంలో ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సెమినార్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సెమినార్ విజయవంతంగా నిర్వహించామని, ఈ సెమినార్ లో నిర్మాణ సంస్థల ప్రతినిధులు, స్థలాల యజమానులు, డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు, రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది, పాత్రికేయులు, వెంచర్ ఓనర్స్, పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన పొందారని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ పై సభ్యులు అడిగిన వివిధ సందేహాలను పూర్తిస్థాయిలో నివృత్తి చేశామని, ఎల్‌ఆర్‌ఎస్ మాడ్యూల్ ను, రిజిస్ట్రేషన్ ప్రక్రియ సూచనలు, మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో వివరించడం జరిగిందని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ టి. సంపత్ కుమార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎస్. రమా కిషోర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.